

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

# అర్జీలకు భాద్యతతో కూడిన పరిష్కారం

- ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 385 అర్జీలు



**నెల్లూరు-కలెక్టరేట్, మే 19, ప్రబతవార్త :** ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలకు భాద్యతతో కూడిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 385 అర్జీలు** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 385 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 170, మున్సిపల్‌శాఖకు సంబంధించి 30, సర్వేకు 32, పంచాయతీరాజ్‌శాఖకు 23, పోలీసుశాఖకు 49, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 17 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం

## జిల్లా యస్.పి జి. కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, మే 19, ప్రభాతవార్త :** స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్.పి. మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 97 ఫిర్యాదులు అందినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. సైదాపురం పరిధికి చెందిన మహిళ, సోషల్ మీడియాలో వచ్చిన యాడ్స్ నమ్మి ఫ్రెండ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోగా, గుర్తుతెలియని వ్యక్తి పరిచయమై ప్లాట్ల వ్యాపారం చేద్దామని నమ్మించి రూ.6,27,900 వేయించుకొని, పత్రాలు అడగగా, మోసం చేశాడని విచారించి న్యాయం చేయాలని కోరారు. ఉలవపాడు పరిధికి చెందినటువంటి మహిళను, తన కుమారుడు రమీజు 2024లో చనిపోయాడని, అది ప్రమాదం కేసుగా నమోదు చేశారని, నా కుమారుని స్నేహితుల మీద అనుమానం ఉందని, లోతుగా దర్యాప్తు జరిపి విచారించి న్యాయం చేయాలని కోరారు. వేదాయపాలెం పరిధికి చెందినటువంటి మహిళను తన భర్త అత్తమామలు అధిక కట్నం కోసం వేధిస్తున్నారని, తనని తన బిడ్డలను పట్టించుకోవడంలేదని కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని, అదే విధంగా రాపూరు పరిధికి చెందిన మహిళను, తనకు ఏడు సంవత్సరాల క్రితం పెళ్లయినట్లు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తనతో విడాకులు తీసుకోకుండానే మరొక మహిళను పెళ్లి చేసుకున్నట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఉమెన్ పిఎస్ డిఎస్పి కెసిహెచ్ రామారావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి 2 సీఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న నాలుగు చికెన్ వ్యర్థాల

## వాహనాలు అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సంగం మే 19 ప్రభాతవార్త** సంగం మండలంలో దువ్వూరు సమీపంలో అక్రమంగా చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న వాహనాలను పోలీసులు, ఎఫ్‌డిఒ పట్టుకున్నారు. వాహనాలను అదుపులోకి తీసుకొని పోలీసులు కొండ సమీపంలో గుంత తీసి పూడ్చి పెట్టారు. వాహనాలపై







కేసులు నమోదు చేశారు. మండలంలో మత్యశాఖ అధికారులు పూర్తి స్థాయిలో గుంటల వద్దకు వెళ్ళి తనిఖీలు చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయి.

# డ్రైన్ కాలువల పూడిక తీత పనులను క్రమం తప్పకుండా చేపట్టండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,మే 19 ప్రభాతవార్త:** నెల్లూరు నగ్గరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైవ్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కొన్ని భవనాలకు కొలతలు వేయించి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. రీ సర్వే ద్వారా ఆస్థి పన్నుల సవరణలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, కొలతలకు, పన్ను డిమాండ్ కు మధ్య వ్యత్యాసం ఉండకూడదని సూచించారు. రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని అనధికార నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు. డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన ర్యాంపులు, మెట్ల నిర్మాణాలను తొలగించి అవసరమైన చోట సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

# కండలేరులో 43.197 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే 19, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో సోమవారం ఉదయం నాటికి జళాశయంలో 43.197 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2210 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2380 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవాలనే ఆలోచన మానుకోవాలి : మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 19, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వ భూములు ఆక్రమించాలనుకొనేవాళ్ళు ఆ ఆలోచన మానుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకొంటామన్నారు. ఆ భూములను ప్రజోపయోగకరంగా మారుస్తామని వెల్లడించారు. సోమవారం సిటీ అభివృద్ధిపై అధికారులు, కాంట్రాక్టర్లు, పార్టీ నేతలు, కోఆర్డినేటర్లతో క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమించాలన్న ఆలోచన మానుకోవాలని హెచ్చరించారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భుములను తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజావసరాలకు వాటిని వినియోగిస్తామన్నారు. సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి అభివృద్ధి ఎక్కడా ఆగటం లేదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు, పార్టీ నేతలకు సూచించారు. రాష్ట్రంలో 68 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. రూ.32 వేల కోట్లు ప్రభుత్వానికి ఖర్చు అవుతోందని తెలిపారు. నిబంధనల ప్రకారం అనర్హుల కార్డులు మాత్రమే తొలగిస్తారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. పార్కులు, పాఠశాలల పనులు పది రోజుల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను మంత్రి నారాయణ ఆదేశించారు. సిటీలో మిగిలి ఉన్న డ్రైన్ల పనులు త్వరలో ప్రారంభించామని అధికారులను మంత్రి ఆదేశించారు. సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీటీడీ నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ డివిజన్ ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

# పిజిఆర్‌ఎస్ అర్జీల పరిష్కారంపై అభిప్రాయాల సేకరణ తప్పనిసరి

- ప్రతి అర్జీని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి
- జిల్లాలో గృహనిర్మాణాల్లో వేగం పెంచాలి
- ఉపాధిహామీ పనులు ముమ్మరంగా చేపట్టాలి
- నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్





**నెల్లూరు-కలెక్టరేట్, మే 19, ప్రబతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారవేదిక (పిజిఆర్‌ఎస్) అర్జీల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అభిప్రాయాలు తప్పనిసరిగా సేకరించాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్‌ఎస్ అర్జీలు, ఉపాధిహామీ, హౌసింగ్, పిఎం సూర్యఘర్ యోజన పథకం మొద్కలెన అంశాలపై సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్ల తో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్‌లో పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల నుంచి సంబంధిత సచివాలయాల సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకుని రిపోర్టు అందించాలని, ఈ విషయమై ఎంపిడీవోలు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే అర్జీల ఆడిటింగ్‌ను కూడా పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. పిజిఆర్‌ఎస్ అర్జీల్లో 60శాతం రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయన్న కలెక్టర్, ప్రతిఅర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఎండార్స్‌మెంటుతో పాటు తగిన ఆధార పత్రాలను కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని, ప్రతివారం కనీసం 70 శాతం తగ్గకుండా పనులు జరిగేలా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని, ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయాన్ని కూడా లబ్ధిదారుల ఖాతాలకు జమచేసిందని, దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటించి అదనపు సాయం జమ అయిన లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్లను త్వరగా పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పిఎం సూర్యఘర్ యోజన పథకం ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ సబ్‌డివిజన్లవారీగా విద్యుత్‌శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆధార్‌కార్డులు లేని ఎస్‌టిలకు త్వరగా కార్డులు ఇప్పించేందుకు కృషి చేయాలని ఎంపిడివోలకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో ఉదయభాస్కర్, జడ్పీ సీఈవో విద్యారమ, హౌసింగ్, డ్వామా పిడిలు వేణుగోపాల్, గంగా భవాని, విద్యుత్ శాఖ ఎస్‌ఈ విజయన్, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, ఐటిడిఎ పివో మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల పాటు రాజధాని లేని రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన

సర్వేపల్లి మినీ మహానాడులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





**వెంకటాచలం, మే 19 ప్రభాతవార్త** గత ఐదేళ్ళ వైసిపి పాలనలో రాజధాని లేని రాష్టంలో అస్తవ్యస్త పాలన సాగిందని రాష్ట దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం వెంకటాచలంలో, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల ఆధ్యక్షతన జరిగిని సర్వేపల్లి నియోజకవర్గం మినీ మహానాడులో ముఖ్య అతిధిగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ముందుగా టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి మంత్రితో పాటు ఎమ్మెల్యే ఇతర నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ళ పాటు రాష్టాన్ని అప్పుల పాలుచేసిందని ఆరోపించారు. గ్రామ పంచాయితీలలో ఒక్క రూపాయి కూడా లేకుండా నిధులను దారి మల్లించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పంచాయితీలను బలోపేతం చేస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను పంచాయితీలకు కేటాయిస్తూ రూ.1800 కోట్లు గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిందని చెప్పారు. నేడు ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట రాజధాని అమరావతి అని తెలిసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలా కృషి చేస్తున్నాడన్నారు. రాజధానిని మార్చడానికి వీలు లేకుండా చట్టం కూడా రూపొందిస్తున్నట్లు చెప్పారు. అపారమైన పరిపాలనా అనుభవం వున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట అభివృద్ధికి పనిచేస్తున్నట్లు చెప్పారు. గతంలో జిల్లాలో రెండో పంటకు ఒక లక్షా అరవై వేల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించేవారని, మొట్ట మొదటి సారిగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 5 లక్షల 24 వేల ఎకరాలకు రెండవ పంటకు సాగునీరు అందిస్తున్నట్లు ఆనం తెలిపారు. రాష్టాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయ్యంగా ఎన్టీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రెండెళ్ళలో సోమశిల హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేసి నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతలను సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం స్థాయిలో పారిశ్రామిక వాడలు తయారు అవుతున్నాయని, తద్వారా నిరుద్యోగ యువత పారిశ్రామిక వెత్తలుగా ఎదగాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను మన ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. సోమశిల జళాశయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చి గత ఐదేళ్ళలో నిలిచి పోయిన పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరించారు.

**వైసిపి పాలనలో నియోజకవర్గంలో దోపిడీకి పాల్పడ్డ మాజీ మంత్రి కాకాణీ** గడచిన వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలు పాటు సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి చేసిన విధ్వంసం రాష్టంలో ఎక్కడా జరగలేదన్నారు. నియోజకవర్గంలోని భూములను తన వారికి ధారాదత్తం చేయడం, గ్రావెల్,ఇసుక మాపియా జోరుగా సాగాయన్నారు. ప్రశ్నించిన తమ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమొదు చేయించారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. తనపై కూడా 18 కేసులు పెట్టారన్నారు. అయినా తాను కేసులకు ఎనాడు భయపడలేదని న్యాయపరంగా అన్ని కేసులను ఎదుర్కోన్నట్లు చెప్పారు. ప్రస్తుతం అనేక కేసులలో నిందితుడిగా వుంటూ పోలీసులు విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేస్తే తాను విచారణకు భయపడేది లేదు అంటూ గంభీర్యం మాటాలు మాట్లాడి రాత్రికి రాత్రి ఎక్కడికో వెల్లి కాకాణీ దాక్కోన్నట్లు ఆయన చెప్పారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో కూడా బెయిల్ కోసం ధరఖాస్తు చేసిన సమయంలో తనపై ఎటువంటి కేసులు లేవని కాకాణీ తప్పుడు పత్రాలు సమర్పించి కోర్టు చేత చీవాట్లు తిన్నారన్నారు. సర్వేపల్లి మినీ మహానాడు సందర్భంగా వెంకటాచలంలోని శ్రిడ్స్ కళ్యాణ మండపం ప్రాంగణం నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలతో జనసంద్రం గా మారింది. ఈ మినీ మహానాడులో మాజీ ఎమ్మెల్యే కోమ్మి లక్ష్మయ్య నాయుడు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, డాక్టర్ జడ్.శివప్రసాద్, పెళ్ళకూరు శ్రీనివాసుల రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి, దావా పెంచల రావు, జెన్ని రమణయ్య, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

# వైద్యం వికటించి బాలింత మృతి

❖ కుటుంబసభ్యుల రోదనలతో దద్దరిల్లిన కావలి ఏరియా వైద్యశాల

❖ న్యాయం జరిగేవరకు ఇక్కడినుంచి వెళ్లం ❖ బాధితుల గగ్గోలు





**కావలి, మే19 ప్రభాతవార్త** కావలి పట్టణ ఏరియా వైద్యశాలలో వైద్యం వికటించి బాలింత రావినూతల సునీత (30) మృతిచెందడంతో కుటుంబసభ్యుల రోదనలతో కావలి ఏరియా వైద్యశాల దద్దరిల్లింది. న్యాయం జరిగేవరకు ఇక్కడినుంచి వెళ్లేదిలేదంటూ బాధితులు వైద్యశాల ఆవరణంలో బైఠాయించిన సంఘటన సోమవారం కావలిలో తీవ్రసంచలనం సృషించింది. వైద్యశాల ఆవరణం ఉద్రిక్తతగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. వివరాలిలా ఉన్నాయి. కుటుంబనియంత్రణ ఆపరేషన్ కోసం వస్తే వైద్యులు శవాన్ని అప్పగించారని బాధితులు గగ్గోలు పెట్టారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని మద్దూరుపాడుకు చెందిన బాలింత రావి నూతల సునీత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం సోమవారం కావలి ఏరియా వైధ్యశాలకు వచ్చారు. థియేటర్‌లోకి తీసుకువెళ్లిన పది నిముషాలకే శవాన్ని ఇచ్చారని బాధితులు ఆరోపించారు. అనస్థీషియా ఇచ్చామని రికవరి అవుతుందని సెలైన్ కడుతున్నామని మాయమాటలు చెప్పి వైద్యులు మోసగించారన్నారు. అనస్థీషియా కోసం 700 రూపాయలు డబ్బులు కూడా తీసుకున్నారని బాధితులు తెలిపారు. బయటనుంచి మందులు కూడా తమచేత తెప్పించారని కుటుంబసభ్యులు రోదిస్తూ తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే తమ బిడ్డ చనిపోయిందని వైద్యశాలముందు కుటుంబసభ్యులు నిరసన నినాదాలతో గందరగోళం సృష్టించారు. మృతురాలి శరీరం చల్లగా ఉందని డాక్టర్లకు చెప్పినా పట్టించుకోలేదని గగ్గోలు పెట్టారు. మృతురాలు సునీతకు రెండునెలల బాబు అని, తల్లిలేని ఈ బిడ్డ పరిస్థితి ఏమిటని కుటుంబసభ్యులు రోదించారు. నిర్లక్ష్యంగా వైద్యసేవలు అందించి శవాన్ని అందచేసిన డాక్టర్లపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. **"మాకు న్యాయం కావాలంటూ వైద్యశాల వద్ద బాధిత కుటుంబసభ్యులు పెద్దఎత్తున గందరగోళం చేశారు."** వైద్యుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. మృతురాలి భర్త బేల్దారుపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మృతురాలికి మొదటి సంతానం 15యేళ్ల దీప్తి అనే పాప, లేకలేక మగబిడ్డ జన్మించడంతో సంబరపడి కుని చేయించుకునేందుకు వైద్యశాలకు వస్తే మృత్యుశాలకు తరలించారని కుటుంబసభ్యులు రోదించారు.

## బోగోలు లో భారీవర్షం

**బిట్రగుంట మే 19 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో అల్పపీడన ప్రభావంవల్ల ఆదివారం అర్ధరాత్రి దాటాక ఉరుములు, పిడుగులుతో కూడుకొన్న భారీవర్షం కురిసింది. దీంతో గత రెండు నెలలుగా వేసవితాపంతో ఇబ్బందులుపడుతున్న ప్రజలకు కొంత మేర ఉపశమనం కలిగింది. సోమవారం కూడా వాతావరణం చల్లగా ఉండటంతో ప్రజలు ఊపిరిపీల్చుకొన్నారు.

## రంధ్రంపడ్డ కల్వర్టును పరిశీలించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట మే 19 ప్రభాతవార్త :** బోగోలు మండలం తాటిచెట్లపాలెం బంగారుపాలెంల మధ్య రోడ్డు మార్గంలో కల్వర్టుకు రంధ్రం పడ్డ ప్రాంతాన్ని సోమవారం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ మార్గంలో ఒక శుభాకార్యానికి వచ్చివెళుతున్నప్పుడు గ్రామస్తులు, పార్టీనేతలు అయన దృష్టికి తీసుకువెళ్లడంతో దానిని పరిశీలన చేశారు. దీనివల్ల గ్రామానికి రవాణా సౌకర్యం ఇబ్బందిగా ఉందని ఆయనకు తెలపడంతో వెంటనే సంబంధిత అధికారులతో వారిముందే ఫోన్లో మాట్లాడి తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. నాగేశ్వరావు, ఎల్. సుధీర్ బాబు తదితరులు ఉన్నారు.

## శెలవు పై వెళ్లిన జేసీ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మే 19, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శెలవు పై ,వెళ్లారు ఈ మేరకు ఒక వారం పాటు శెలవు తీసుకొని ఉన్నారు. తమ వ్యక్తిగత కారణాల వల్ల తమ సొంత ఊరికి వెళ్ళినట్టు సమాచారం.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి



**ఆత్మకూరు,మే19,ప్రభాతవార్త:** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సోమవారం ఆత్మకూరు పట్టణంలోని బైపాస్ రోడ్డు సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రైతు సంఘ నాయకులు ఆంధ్ర శ్రీనివాసరెడ్డి, ముదిరెడ్డి తిరుపతిరెడ్డిలు పుచ్చలపల్లి సుందర్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్ పుచ్చల సుందరయ్య జీవిత విశేషాలను వివరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘ సభ్యులు చిన్న, మజ్జిగ రవీంద్రరెడ్డి, మజ్జిగ బ్రహ్మారెడ్డి, కరేటి విజయకుమార్, షేక్ రజాక్‌బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి భారీ షాక్



**దగదర్తి, మే19, ప్రభాతవార్త :** దగదర్తి మండలం ఉపాధ్యక్ష ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చుక్కెదురైంది. ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఇండిపెండెంట్‌గా ఉప మండల అధ్యక్షురాలుగా కుడుముల చిన్నమ్మ ఎన్నిక 11 మంది ఎంపీటీసీల్లో ఒక్కరు రాజీనామా చేయగా.. ఇద్దరు గైర్హాజరు. 8 మంది ఎంపీటీసీలు వైసీపీకి దూరం జరిగి ఇండిపెండెంట్‌గా ఉప మండల అధ్యక్షుని ఎన్నుకున్న వైనం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నాయకత్వంపై అసంతృప్తితో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్ నాయుడు వర్గం.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి



**వింజమూరు, మే19, ప్రభాతవార్త :** విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం వింజమూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుత్తలూరు మండలం బైరవరం గ్రామానికి చెందిన బోగిరెడ్డి చిన్న ఓబుల్‌రెడ్డి(23) వింజమూరుకు వస్తుండగా ఓ చిల్లర దుకాణం దగ్గర ఆగి స్తంభానికి చేయి తగలడంతో వెంటనే విద్యుత్ షాక్‌కు గురై పడిపోయాడు. వెంటనే అతనిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా కొన ఊపిరితో ఉన్న అతనిని ప్రభుత్వ వైద్యులు శతవిధాలుగా కాపాడేందుకు ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే గుండె స్పందన లేకపోవడంతో కాపాడలేకపోయారు. మృతుడు నేవీ, బీఎస్ఎఫ్ కోర్స్ నందు తిరుపతి అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. వారి తల్లిదండ్రులకు ఇతను చిన్న వాడు. బిడ్డ మృతి వార్త విని తల్లిదండ్రులుతో పాటు గ్రామస్తులు కూడా కంటతడి పెట్టారు.

## తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న సర్పంచ్ మండల ఉపాధ్యక్షులు



**వింజమూరు, మే19, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ సర్పంచ్ నల్లగొండ సృజన, మండల ఉపాధ్యక్షుడు ఎంపీటీసీ సభ్యులు ఆనంగి రమణయ్యలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం స్థానిక ఎస్వీ కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలుగు దేశం నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో ఇరువురు తెలుగుదేశం పార్టీ కండువా వేసుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సురేష్ చేస్తున్న అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించడం మీదట పార్టీలో చేరామని వారు తెలిపారు. ఇక నుండి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## వృద్ధాశ్రమానికి సర్జికల్ బెడ్ వితరణ



**కావలిరూరల్, మే19 ప్రభాతవార్త :** కావలి ముసునూరు నివాసులు కానిస్టేబుల్ కేశవరపు ఏసురత్నం తండ్రి విశ్రాంత ఆర్మీ ఉద్యోగి స్వర్గీయ కేశవరపు కొండయ్య జ్ఞాపకార్థంగా ఏలూరుపాడులో ఉన్న ఆపద్బాంధవ మధు వృద్ధాశ్రమానికి సంయుక్త సేవాసంస్థ ద్వారా సర్జికల్ బెడ్‌ను సోమవారం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు షేక్.ఖాదర్‌బాష మాట్లాడారు. ఏలూరుపాడులో ఉన్నటువంటి మధు వృద్ధాశ్రమానికి సంయుక్త సేవాసంస్థ ద్వారా సర్జికల్‌బెడ్‌ను అందచేసిన కేశవరపు ఏసురత్నం, వారి కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలియచేశారు మధు వృద్ధాశ్రమంలో ఉంటున్న అనారోగ్యబాధితులకు ఈ మంచం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దాత కానిస్టేబుల్ కేశవరపు ఏసురత్నం వారి తల్లి కేశవరపు కోటి రత్నం, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అద్యక్షులు గంగపట్నం సురేంద్ర, వృద్ధాశ్రమం నిర్వాహకులు దామా మధుసూధన్‌రావు పాల్గొన్నారు.

## ఎస్టిలు ఆధార్‌క్యాంపును సద్వినియోగ పర్చుకోవాలి



**కావలిరూరల్, మే19 ప్రభాతవార్త :** కావలి మండలంలోని ఎస్టీలకు సంబంధించిన ఆధార్ క్యాంపు జరుగుతుందని అందరూ సద్వినియోగ పర్చుకోవాలని కావలి మండల పరిషత్ అభివృద్ధి కారిణి చేవూరు శ్రీదేవి తెలియచేశారు. కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెం, గౌరవరం గ్రామ పంచాయితీలకు సంబంధించిన ఎస్టిలకు గౌరవరం సచివాలయం నందు ఆధార్ నమోదుకేంద్రంను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ ఆధార్ సెంటర్‌ను సోమవారం కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి చేవూరు శ్రీదేవి సందర్శించి మాట్లాడారు. 6 సంవత్సరములనుండి 60 సంవత్సరములవరకు ఉన్నన ఎస్టి ప్రజలు డోమినోస్పెల్ సర్టిఫికెట్ ద్వారా ఆధార్‌ను క్రియేట్ చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ క్యాంపును ఎస్టి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవరం టిడిపి నాయకులు సురే శ్రీనివాసులురెడ్డి, పంచాయితి కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి



**అల్లూరు,మే 19,ప్రభాతవార్త:** కమ్యూనిస్టు యోధుడు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం అల్లూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం శ్రేణులు ఘనంగా నిర్వహించారు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం అస్తమిచ్చిన ఎర్ర సూర్యుడు పుచ్చలపల్లి సుందరయ్య పేదలకు చేసిన సేవలను నాయకులు కొనియాడారు కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎస్కె రషీద్. భాస్కర్. రమణయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినులకు డ్రస్ మెటీరియల్ అందచేత



**కావలిరూరల్, మే19 ప్రభాతవార్త :** కావలి బ్రాహ్మణ మహాసంఘం, ఒంగోలు సనాతన ధర్మభారతి (యుకె) వారి సహకారంతో కావలి బ్రాహ్మణ మహాసంఘం అద్యక్షులు పివియస్ ప్రసాద్ ఆధ్వర్యంలో కావలి శివాలయం పక్కన ఉన్న శంకరమఠం నందు సోమవారం పదిహేనుమంది విద్యార్థినులకు డ్రస్ మెటీరియల్ అందచేయడం జరిగింది. మరియు దీనికి అవసరమైన స్టిచ్చింగ్ కూలీ కూడా సంస్థ వారే ఇవ్వడం జరిగింది. అడిగిన వెంటనే అనుమతినిచ్చిన శంకరమఠం అద్యక్షులు కసవరాజు శ్రీనివాసరావుకు బ్రాహ్మణ మహాసంఘం తరఫున ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శంకరమఠం ప్రధాన అర్చకులు తెలికేపల్లి రామచంద్రయ్య, మల్లికార్జున శర్మ, ప్రధానకార్యదర్శి జి.మారుతీరామారావు, బ్రాహ్మణ మహాసంఘం ప్రధానకార్యదర్శి టి.శ్రీనివాసులు, వైస్‌ప్రెసిడెంట్ టి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎంవియస్ రాజేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జేమ్స్ పై దాడి అనాగరికం

– ఊటుకూరు నాగార్జున



**నెల్లూరు రూరల్, మే 19, ప్రభాతవార్త :** తీవ్రంగా గాయపడి నెల్లూరు ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తిరుపతికి చెందిన దళిత విద్యార్థి జేమ్స్‌ను జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి పరామర్శించారు. అనంతరం నెల్లూరు విఆర్సి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, జేమ్స్‌పై దాడిని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత రెడ్డిలు అన్నారు. జేమ్స్ పై దాడిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అత్యంత పాశవికంగా దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి జరిగిందని, ఇది ఒక అమానుష చర్య అన్నారు. దాడుల సంస్కృతి మంచిది కాదని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ప్రజలకు ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ 11 నెలల పాలనలో ప్రజలపై దాడులు దౌర్జన్యాలే తప్ప అభివృద్ధి, సంక్షేమం శూన్యం అన్నారు. ఎప్పుడు ఎవరి మీద ఏ పక్క నుంచి దాడి జరుగుతుందా అన్న అభద్రతాభావంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇలాంటి దాడులు పునరావృతమైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి ఉద్యమ బాట పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## గంధం యుగంధర్‌ను పరామర్శ : చేవూరు



**విడవలూరు, మే 19, ప్రభాతవార్త:** మండలంలోని గాదెలదిన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంధం యుగంధర్ తల్లి కౌసల్యమ్మ ఇటీవల మృతి చెందారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి యుగంధర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు ఏటూరు శ్రీనివాసులు రెడ్డి, మోహన్ రెడ్డి, హుస్సేన్ భాష, నెల్లూరు వెంకటేశ్వర్లు, షేక్ దిన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## లింగేశ్వర స్వామికి విశేష పూజలు



**విడవలూరు, మే 19 ప్రభాతవార్త:** మండల కేంద్రం యలగాలమ్మ గుంట పరిధిలో వెలసియున్న శ్రీ శాంభవి సహిత స్వభూలింగేశ్వరస్వామి సోమవారం సందర్భంగా విశేష పూజ నిర్వహించారు. స్వామివారికి ఉదయం తైలాభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, విశేష పూలఅలంకరణ అలంకరించడంతో స్వామివారు భక్తులకు ఆదిపరమేశ్వర రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భజన భక్త మండల వారిచే భక్తి గీతాలు ఆలపించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం సేవకులు ఏర్పాటు చేశారు.

## మినిమహానాడుకు బయలు దేరిన టిడిపినేతలు



**సీతారామపురం మే 19 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన వింజమూరు మండల కేంద్రంలోని ఎస్వి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినిమహానాడు కార్యక్రమానికి సీతారామపురం మండలంలోని 14 పంచాయితీల నుండి వందల సంఖ్యలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు బయలు దేరారు.

## సీఆర్ఎంటీలతో సమావేశం నిర్వహించిన ఎంఈఓ



**ఉదయగిరి, మే19, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు విద్య వనరుల కేంద్రంలో సోమవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ మెగా పేరెంట్ అండ్‌టీచర్స్ మీటింగ్, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహాయం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిడ్స్ పంపిణీ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.

## జనంకి జవాబుదారీగా ఉందాం



**నెల్లూరు రూరల్, మే 19, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి తరలివచ్చిన టీడీపీ నేతలు, కార్యకర్తలు దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు. కార్యకర్తల శ్రమతోనే టీడీపీ గెలుపు సాధ్యమైంది. చరిత్రలో నిలిచిపోయేలా నన్ను నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, చంద్రబాబు పాలనలో సింహపురికి మంచిరోజులు వచ్చాయి. రాష్ట్రానికి ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆపద్బాంధవుడిగా మారారు. అయన పాలనలో అన్ని వ్యవస్థలూ గాడిన పడతాయి అన్నారు. జనంకి జవాబుదారీగా ఉందాం. కష్టం చేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా నిరంతరం ప్రజల మధ్యలోనే ఉందాంమని తెలిపారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్‌కు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వస్తుంది. చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీఎంగా బాధ్యతలు స్వీకరణ



**వింజమూరు, మే19, ప్రభాతవార్త :** వింజమూరు డీఆర్‌డీఏ వెలుగు కార్యాలయం ఏపీఎంగా బి. సుధాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కార్యాలయంలో హెచ్‌ఆర్ ఏపీఎంగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వింజమూరు ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. గతంలో వింజమూరులో వెలుగు కార్యాలయం నందు ఏరియా కోఆర్డినేటర్‌గా పని చేసిన అనుభం ఉంది. స్థానిక సిబ్బందితో సమావేశం నిర్వహించి శాఖాపరమైన పలు అంశాలను చర్చించారు. లోకేష్ ప్రొఫైల్, కటాఫ్ డేటా, ఎస్‌హెచ్‌జీ, జియోటాకింగ్, నెంబర్ ఫేషియల్ క్యాప్చరింగ్, ఏసీఎల్సీ పలు అంశాలను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీలు లక్ష్మీ కుమారి, సునీత, సుశీలమ్మ, విజయమ్మ, ఎల్సీసీసీ సురేష్, ఎఫ్‌సీఓసీసీ ఆదిలక్ష్మి, డేటా ఎంట్రీ సువార్తమ్మ పాల్గొన్నారు.

## భూకబ్జాలు ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం

– రాష్ట్ర అధికార ప్రతినిధి మలి నిర్మల



**నెల్లూరు రూరల్, మే 19, ప్రభాతవార్త :** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి అవుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. పేదల ఇల్లులు తొలగించే విషయంలో చూపుతున్న ఉత్సాహం, ప్రభుత్వ భూములను, స్థలాలను కాపాడే విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారట్టు వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మలి నిర్మల కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నెల్లూరు సిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాలను అధికార పార్టీ అండదండలతో కబ్జాదారులు కబ్జాలు చేస్తుంటే అధికారులు కూటమి నేతలు కు కళ్ళు కనిపించడం లేదా అని ఆమె అన్నారు. ప్రభుత్వ స్థలాలను, భూములను అమ్మేస్తున్న అధికారులు ఎందుకు స్పందించడం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆమె తప్పు పట్టారు. కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలాలను మాయం చేస్తుంటే అధికారులు పట్టినట్టు వ్యవహరిస్తున్న అధికారులను ఏమన్నాలో అర్థం కావడం లేదన్నారు. ఇదేవిధంగా పూటను ప్రభుత్వ నాయకులు అధికారులు వ్యవహరిస్తే ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడ కబ్జా అవుతున్నాయో ఆధారాలతో మీడియా సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

## మైనార్టీలకు రాయితీలపై రుణాలు



**ఉదయగిరి, మే 19, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని మైనార్టీలకు ప్రభుత్వం సోమవారం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందించే రాయితీ రుణాలు కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ అప్పాజీ సోమవారం తెలిపారు. ముస్లింలు, బౌద్దులు, సిక్కులు, జైన్లు, పార్సీలు అర్హులని పేర్కొన్నారు. 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు తగు ధృవపత్రాలతో 25వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ అప్పాజీ సూచించారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**జలదంకి,మే19,ప్రభాతవార్త:** పేదలకోసం చివరివరు పోరుసలిపి ఎర్రసూరీడుగ పేరుగాంచిన అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సోమవారం జలదంకిలో ఘనంగా జరిపారు.స్థానిక సరే చెంచురెడ్డి భవన్‌లో జరిగిన వర్ధంతి వేడుకల్లో సిపిఎం,వ్యవసాయ కార్మికసంఘం ,సిఐటియు, నాయకులు కామ్రేడ్ పుచ్చలపల్లికి ఘన నివాళులర్పించారు.జోహార్ పుచ్చలపల్లి కొనసాగిస్తాం స్తాం అమరజీవి ఆశయాలను అంటు నినాదాలు చేశారు.ఈసందర్భంగ సిపియం ప్రాంతీయ కమిటి కార్యదర్శి, జిల్లా రైతుసంఘం కమిటి సభ్యులు గడ్డం మాల్యాద్రి,కులవివక్షత పోరాట కమిటి నాయకుడు మేలంగి ఆంతోని, సిఐటియు నాయకుడు శెట్టిపల్లి అయ్యన్న,జిల్లా రైతుసంఘ నేత రావి మాల్యాద్రి తదితరులు మాట్లాడారు. నెల్లూరు జిల్లా అలగానిపాడు భూస్వామ్య కుటుంబంలో జన్మించి చిన్నతనంనుంచే సమాజంలో వేళ్ళూనికొని వున్న కులవివక్షత,అసమానతలను గట్టిగ వ్యతిరేకించి సమానత్వంకోసం పోరాడిన యోధుడు సుందరయ్యని కీర్తించారు.విద్యార్ది దశలో ఆయన అసమాన పోరుతో అందరి హృదయాలలో చెరగని ముద్రవేసుకున్నాడని శ్లాఘించారు.భూమికోసం,భుక్తికోసమే అసమాన పోరాటాలు చేసిన సుందరయ్య చిరస్మరణీయుడని కొనియాడారు.మనంకూడ పుచ్చలపల్లి అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయాలను ముందుకుతీ సుకుపోలసిన అవసరం ఎంతైనావుందని పిలుపునిచ్చారు.ఈకార్యాక్రమంలో గోసు ప్రసాద్,కుట్టుబోయిన శీనయ్య, బత్తల నరశింహం తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రాయితీ రుణాలకు ధరఖాస్తు చేసుకోండి



**రాపూరు,మే19ప్రభాతవార్త :** మండలంలో మైనారిటీలకు సంబందించిన రుణాలకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని రాపూరు మండల అభివృద్ధి అధికారిణి మారెళ్ళ భవాని కోరారు. 2025..26 సంవత్సరానికి సంబందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట మైనారిటీస్ కార్పోరేషన్ ద్వారా వివిధ పధకాల కింద సబ్సీడీ రుణాలు పోందేందుకు అర్హులైన వారు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముస్లీంలు, భౌద్దులు, జైనులు, సిక్కులు, మరియు పార్శికులు కులాలకు చెందిన వారు ఈ రుణాలకు అర్హులన్నారు. రుణం పోందోరు వారు 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు కలిగి వుండాలని వార్షిక ఆధాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1 లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షల లోపు కలిగి వుండాలన్నారు. కులధృవీకరణ పత్రం, తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు తప్పని సరిగా వుండాలన్నారు.అభ్యర్థి 2 పాస్‌పోర్టు పోటీలు, రవాణా పథకానికి ధరఖాస్తు చేసుకునే వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని, జనరిక్ మెడికల్స్ కోరకు డి.ఫార్మసీ,భీ పార్మసీ పూర్తి చేసి వుండాలన్నారు. అర్హులైన వారు ఈ నెల 25 లపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ముస్లీంలకు కులధృవీకరణ అవసరం లేదన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి



**మనుబోలు మే 19 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పేదల పాలిట పెన్నిధి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలు సోమవారం మనుబోలులో ఘనంగా నిర్వహించారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దేవదానం మాట్లాడుతు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు దేవదానం మాట్లాడుతు సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించి తన ఆస్తిని పేదల కోసం ఇచ్చి పిల్లలు పుడితే స్వార్థం వస్తుందని భావించి తనకు పిల్లలు లేకుండా తన పార్టీ కార్యకర్తలే బిడ్డలుగా భావించి చివరి వరకు నిలిచారని ఆయన కొనియాడారు. చిన్న పదవి వస్తే పెద్ద పెద్ద కార్లలలో తిరిగే ఈ రోజుల్లో పార్లమెంట్‌కు ప్రతిపక్ష నేతగా ఉండి సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లిన వ్యక్తి తుది శ్వాస వరకు పేదల కోసం ఆలోచించారు. వారి ఆశయసాధన కోసం అందరం పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యాప్తంగా సిపిఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేజర్ల సాక్షి విలేఖరు అకాల మృతి



**చేజర్ల మే 19 ప్రభాతవార్త :** చేజర్ల మండలం సాక్షి దినపత్రిక విలేఖరు తోట రవీంద్రబాబు ( 47) అనారోగ్యంతో సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. రవీంద్ర గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపద్యంలో నెల్లూరులోని ఓ ప్రవేటు వైద్యశాలలో చికిత్స పొందుతు మృతి చెందాడు. రవీంద్ర మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన కుల్లూరుకి తరలించారు. రవీంద్ర మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## రీసర్వేని సద్వినియోగం చేసుకోండి



**మనుబోలు మే 19 ప్రభాతవార్త :** రెండో విడత సర్వే జరుగుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దారు సిహెచ్ సుబ్బయ్య పేర్కున్నారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతు మనుబోలు రీ సర్వే రెండో విడత జరుగుతుందని రెవిన్యూ సిబ్బంది పది టీములుగా ఏర్పడి రీ సర్వే చేస్తున్నారని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా రేషన్‌కార్డు చేసుకోవలసిన వారు సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. నీటి పన్ను బకాయిలను సైట్ సచివాలయంలో ఓపెన్ అయిందని నీటి పన్ను బకాయిలను చెల్లించి నీటి కాలువల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అదే విధంగా ఇళ్ళ స్థలాలు కావాల్సిన వారు ధరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ భూమిని గుర్తించి ఆర్హులైన వారికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా జీవో నెంబర్ 30 ప్రకారం ప్రభుత్వ స్థలాలలో ఇల్లు కట్టుకొని ఉంటే వారు సచివాలయాల్లో దఖాస్తు చేసుకుంటే వారికి సరైన హక్కులు లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్రీవెన్స్‌తో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు ద్వారా 15 రోజుల్లోపు పరిష్కారం చేయడం జరుగుంతుందని తెలిపారు.

## రైలు డీకొని వ్యక్తికీ గాయాలు



**బిట్రగుంట మే 19 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పడుగుపాడు నెల్లూరు రైల్వే స్టేషన్‌ల మధ్య ఆదివారం రైలు తగలడం వలన గాయపడినాడు. చుట్టుపక్కల వారి సహాయంతో 108 అంబులెన్సు ద్వారా నెల్లూరు జిజిహెచ్ నందు చేర్చాబడినారని రైల్వే పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తి. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. సదరు వ్యక్తి వివరాలు తెలిసినవారు కావలి జిఆర్‌పి ఎస్సై కి తెలపాలని కోరారు.

## నిర్దేశించిన సమయానికి పరిష్కారాలను అందించండి

### -డిప్యూటీ కమిషనర్ చెన్నుడు



**నెల్లూరు కార్పొరేషన్,మే 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అర్జీదారుల నుంచి అందుకున్న సమస్యలకు నిర్దేశించిన సమయంలోపే పరిష్కారం అందించాలని నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహిం చారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. మాట్లాడుతూ ఫిర్యాదులను సంబంధిత విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారు లకు సత్వర పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విభాగాల వారీగా టిడ్కో -20 ఎపిసిఒఎస్-4 ఇంజనీరింగ్-7 టౌన్ ప్లానింగ్-11 రెవెన్యూ-8 పెన్షన్-2 బిల్స్-4 పబ్లిక్ హెల్త్-2, మొత్తం 58 ఫిర్యాదులను అందుకున్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చండి..

### - కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన సిపిఐ నాయకులు



**నెల్లూరు కలెక్టరేట్, మే 19, ప్రభాతవార్త** సోమవారం కలెక్టరేట్ వద్ద సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ నగరవాసులకు రెండు సెంట్లు ఇస్తానని అదేవిధంగా ఎన్నో నిర్మాణంకు ఐదు లక్షలు రూపాయలు ఇస్తానని చెప్పిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అర్హులకు ఎక్కడ భూములు ఇచ్చిన దాఖలాలు లేవు అదేవిధంగా రేషన్ కార్డులు నిబంధనలు పెట్టకుండా గతి ప్రభుత్వం ఎలాగైతే అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశారు అదేవిధంగా రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు సూపర్ సిక్స్ అమలు చేసే వరకు దసలువారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియార్, సిపిఐ సీనియర్ నాయకులు వి. రామరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, యామల మధు, సుబ్బరాయుడు, మహిళా సంఘం నాయకురాలు శిరీష, లతా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అర్జీలు స్వీకరించిన తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, మే 19, ప్రభాతవార్త :** సోమవారం జరిగిన ప్రజావేదిక పరిష్కార కార్యక్రమంలో మండల ప్రజలు తహసిల్దార్ కార్యాలయంకు చేరుకుని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డికి అర్జీలు అందజేశారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ కార్డు లేని ప్రజలు వేగవంతంగా నమోదు చేసుకోవాలి, ఏమైనా సమస్యలు ఉన్న, గ్రామ విఆర్ఓలను సంప్రదించి రేషన్ కార్డు నమోదు పత్రాలు అందజేయాలి తద్వారా పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విఆర్వోలకు శిస్తు వసూలు వేగవంతం చేయాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో కూడా ప్రజా వేదిక నిర్వహించడంతో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సారంగపాణి, స్థానిక ఎంపీడీవో సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, కొడవలూరుపంచాయితీ టిడిపి యువ నాయకులు కోవూరు వెంకీ, యల్లయపాలెం నాయకులు భూలోకం విజయకుమార్, రెవెన్యూ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఏపీఎం కృష్ణవేణి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నిర్మల, నాగభూషణమ్మ, పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టొయోటా మోగా సమ్మర్‌సెలబ్రేషన్స్

**నెల్లూరు,మే19 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులకు మరింత మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు అందించేందుకు తమ సంస్థ మెగా సమ్మర్ సెలబ్రేషన్స్‌ను ఏర్పాటుచేయటం జరిగిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్స్ సేల్స్,సర్వీస్,యూజ్డ్‌కార్ సౌత్‌రీజియన్ చీఫ్ కర్ప్రజెంటీటివ్ ఉపాధ్యక్షులు వైస్ లైన్ సిగామణి పేర్కొన్నారు.సోమవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మే,జూన్ నెలల్లో దేశంలోని అన్నీ టొయోటా డీలర్‌షిప్స్‌లో ఈ సమ్మర్ సెలబ్రేషన్స్ అందుబాటులో ఉంటాయన్నారు. నూతన కార్ల కొనుగోలు, పాత కార్ల సర్వీసు, సర్టిఫైడ్ యూజ్డ్‌కార్ల గుర్తింపు , వాహనాల ఉపకరణాల అప్‌గ్రేడ్ వంటికి ఈ క్యాంపులో అందుబాటులో ఉంటాయన్నారు.ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ, కర్నాటక, డీలర్స్‌లో ప్రస్తుతం ఈ సౌకర్యాలు అందుబాటులోకి తేవటం జరిగిందన్నారు. వాహనాలతోపాటూ వాటి యజమానులకు కూడా ఈ క్యాంపుల్లో ఉచిత ఆరోగ్యశిబిరాలను చేపట్టనున్నామని, తద్వారా, వినియోగదారులకు మరింత చేరువ కావటం జరుగుతుందన్నారు.ఈ సెలబ్రేషన్స్‌ను వినియోగదారులు అందిపుచ్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం



**నెల్లూరు,మే 19 ప్రభాతవార్త-విద్య** సిపిఎం పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధింతి కార్యక్రమం సందర్భంగా నగరంలోని అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలోని స్థానిక పుచ్చలపల్లి సుందయ్య విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన, మజ్జిగ చలివేంద్రాలను నిర్వహించారు.ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతు దక్షిణభారత కమ్యునిష్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి ఆశయసాధనకు యువత కృషిచేయ్యాలన్నారు .జిల్లాలోని అలగానిపాడు గ్రామంలో జన్మించిన పుచ్చలపల్లి పేద బడుగు, బలహీన వర్గాల అభ్యునతికి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో నిత్యం తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల సాధన కోసం కృసిచేస్తున్నామన్నరు. బాధితుల పక్షాన ఉంటూ అనేక విజయాలు సాధించామని తెలిపారు. సొంత గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటుచేసి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారన్నారు. బాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనకోసం కూడా పుచ్చలపల్లి అనేక పోరాటాలు సాగించారని తెలిపారు. అప్పటి రోజుల్లోనే ఆర్ఎస్ఎస్ వల్ల దేశానికి రానున్నప్రమదాన్ని పుచ్చలపల్లి గుర్తించటం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతు పుచ్చల పల్లి వర్ధింతి సందర్భంగా సేవా కార్యక్రమాలను చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎం.మోహనరావు, కత్తి శ్రీనివాసులు, అజయ్‌కుమార్, నాగేశ్వరరావు, మస్తాన్‌బీ, అన్నపూర్ణ, రమణయ్య, షాహీనా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్,మే 19 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థా నిక 39 వ వార్డులో జరుగుతున్న పారి శుద్ధ్య ప్రక్రియను సెక్రటరీ, ఇన్స్పెక్టర్ , సూపర్వైజరల తో కలిసి పర్యవేక్షించారు. ఖాళీ స్థలాల్లో ప్రజలు చెత్తను వేయకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. 39 వ వార్డ్ లో 5 బ్లాక్ స్పాట్స్ గాను 2 గ్రీన్ స్పాట్స్ గా మార్చాగా మిగిలిన మూడు కూడా గ్రీన్ స్పాట్స్ గా మార్చాలని సూచించారు. సైడ్ కాలువలలో పూడికలు రెగ్యులర్ గా చేయిం చకపోతే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రతిరోజు మేస్త్రి మరియు సెక్రటరీ వార్డు మొత్తం తిరిగి ప్రజలతో మాట్లాడుతూ వాళ్ళకున్న పారిశుధ్య సమస్యలు వెంటనే పరిష్కరిస్తూ అలాగే కాలువలలో ఉన్న చౌక్ పాయింట్స్ ని ప్రతిరోజు తీస్తూ ఉండాలని ఆదేశించారు. దోమల వల్ల వచ్చే అనారోగ్య సమస్యల నివారణ కొరకు ఫాగింగ్ , స్ప్రేయింగ్ ఆయిల్ బాల్స్ ప్రక్రియ సజావుగా వార్డులో చేస్తున్నారని గమనించి అలాగే కొనసాగించమని సూచించారు. విరిగిపోయిన చెట్టు కొమ్మలను, స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లను ఎప్పటికప్పుడు తీసివేయించవలసిందిగా ఆదేశించారు.

## పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య



బుచ్చి మే 19 ప్రభాతవార్త పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు అన్నారు.సోమవారం బుచ్చి రెడ్డిపాళెం సిపిఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతు వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేశారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొతంశెట్టి శ్రీనివాసులు, చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానిబాషా, షేక్.ఖాదర్‌బాషా, పడవల సుబ్రహ్మణ్యం, దత్తశ్రీకోటయ్య, కొమ్మి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు మాల్యాద్రి, రాము,ప్రసాద్, రాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఆరామమారుతి నిలయంలో హనుమజ్జయంతి మహోత్సవ వేడుకలు





**కలువాయి మే 19 ప్రభాతవార్త** రామ రామ...రఘురామ అనిపాడుతున్నహను మా...అంతభక్తి పరవ శమా.... ఒకంట మమ్ము గనుమా అంటు శ్రీ ఆరామ మారుతి నిల యంలో భక్తులు పరశించి ఆలపిస్తున్న పాటలు అత్యంత మనోహరంగా ఉన్నాయి. కలువాయి మండలం కుల్లూరు గ్రామంలో శ్రీ ఆ రామమా రుతి నిలయం నందు వెలసియున్న శ్రీ అభయాంజనేయస్వామి సన్నిధి నందు 22 న హనుమజ్జయంతి వేడుకలను వైభవంగా నిర్వహిం చనున్నట్లు ఆరామమారుతి నిలయం అధ్యక్షులు మాదాసు గంగా దరం సోమవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు.

**స్థలం పురాణం** కడప,పెంచలకోన మార్గంలో తూర్పు కనుమల మధ్య కుల్లూరు గ్రామానికి దక్షణాన "ఉద్యాన వనాలు పంటపొలాలు " మనోజ్ఞ ప్రకృతి ప్రశాంతదివ్యస్థలిలలో భక్తుల పాలిట కల్పతరువై శ్రీ అభయాంజనేయస్వామి వారు వేంచేసియున్నారు. 39 అడుగల శ్రీస్వామి వారి దివ్యమంగళమూర్తి కన్నుల పండుగగా ఈ ప్రదేశం నందు వెలుగొందుతుంది. చూపరులకు దివ్య అనుభూతిని కలిగిస్తుంది.స్వామి వారి విగ్రహం చుట్టు సువిశాలమైన ప్రాంగణంలో అతిధి గృహం రకరకాలపూల మొక్కలు స్వామి వారి కైంకర్యానికి పూశాయి అన్న విధంగా ఉన్నాయి.వీటితోపాటు ప్రత్యే కంగా విద్యుత్ దీపాల అలంకరణ విశేష ఆకర్షణగా నిలుస్తోంది.ఈ ప్రాంతానికి చెందిన మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం ఆంజనేయస్వామి కి విశేష భక్తులు అవడంతో శ్రీ ఆంజనేయస్వామి మాలాధారణలు తన చిరకాల కోరికగా స్వామి వారి ఆలయాన్ని ఏర్పాటు చేసేందుకు కంకణం దాల్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహాయంతో నిర్మాణం చేశారు .ప్రతి ఏటా పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా వేలాది మంది భక్తులకు అభయాంజనేయస్వామి సన్నిధానం నందు అన్నదాన కార్యక్రమాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.డాక్టర్ కనకాల వెంకటేష్,డాక్టర్ శిల్పా,మాదాస్ యజ్ఞపవన్ దంపతులచే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈనెల 22న హనుమజ్జయంతి పర్వది నాన్ని పురస్కరించుకొని స్వామి వారి సన్నిధానంలో జరగవల్సిన పూజా కైంకర్యాలు అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో మాజీ ఎంఎల్‌సి మాదాస్ గంగా దరం,గ్రామ దత్తత స్వీకరిణి నళిని గంగాధరంలు పర్యవేక్షిస్తున్నారు. దూరప్రాంతాల నుండి ఎందరో భక్తులు జిల్లా స్థాయిలో అధికారు లు,రాష్ట్ర స్థాయిలో ప్రజా ప్రతినిదులు ఈగ్రామానికి వచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.

## అమ్మవారిని దర్శించుకున్న కావలి ఎమ్మెల్యే



**కావలి, మే19 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయితీ రామచంద్రాపురం గ్రామంలో నూతనంగా విగ్రహప్రతిష్ఠ చేసిన శ్రీ రాజ రాజేశ్వరి చంద్రమౌ ళీశ్వరస్వామివారిని సోమవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ఆలయ కమిటి సభ్యులు ఘనస్వాగతం పలికారు. కావలి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

## నెల్లూరు సిటీ పెద్ద ఎత్తున వైసిపిలో చేరికలు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 19, ప్రభాతవార్త** నెల్లూరు సిటీ టిడిపి,జనసేన ల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 కుటుంబాలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే, ప్రజలకు సముచిత న్యాయమని విశ్వాసం వ్యక్తం చేసిన కార్యకర్తలు నెల్లూరు రాంజీ నగర్ వైసిపి ఆఫీసులో జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు 48 డివిజన్ ఇంచార్జ్ షేక్ సిద్దిక్ ఆధ్వర్యంలో టిడిపి, జనసేన పార్టీల నుంచి ఆబిద్ టీమ్ 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకిఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు సిద్దిక్ ఆధ్వర్యంలో టిడిపి జనసేన లను వీడి 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలల్లో లభిస్తున్న ఆదరణకు ఇది సంకేతమన్నారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఆ పార్టీ 11 నెలలోనే ప్రజాగ్రహానికి గురైందన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి.. మోసపు మాటలతో ఈరోజు చంద్రబాబు ప్రజల్ని నిలువునా దగా చేశారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈ రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్న ఆకాంక్ష ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకి రాబోయే రోజుల్లో సముచిత గౌరవం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, వైసిపి నాయకులు రఫీ భాయ్, జిల్లా యక్టివిటీ సెక్రటరీ జహీద్, వైసీపీ సీనియర్ నాయకులు ఖజానా వెంకట శేషయ్య ఆచారి, బెల్లంకొండ వాణి, ముని కృష్ణ, మున్నా, సాబీర్, రబ్బు, ఇంతియాజ్, నాయబ్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## శేషవాహనంపైన శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి



**బుచ్చి మే 19 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్స వాలలో భాగంగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి శేషవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఉదయం తిరుచా ఉత్స వం జరిగిం ది. తిరుచా ఉత్సవానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు శ్రీశైలం శ్రీనివాసులు కుమారులు జొన్నవాడ, అలాగే శేషవాహనం ఉభయకర్తలుగా కీర్తి శేషులు మేనకూరు ఆదిశేషారెడ్డి కుమారుడు ఎం ,రమణారెడ్డి వ్యవ హరించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి, సేవా కమీటి చైర్మన్ తిరుమూరు అశోకరెడ్డి,తిరువాయి పాటి నందకుమార్ తదితరులు పర్యవేక్షించారు. మహిళలు ఆడిన కోలాటం అద్భుతంగా ఉన్నిందని భక్తులు మెచ్చుకున్నారు.

## జొన్నవాడలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ సందర్శించిన డిప్యూటి ఎంపిడిఒ



బుచ్చి మే 19 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలో ఎస్‌డబ్ల్యూపిసి షెడ్‌ను డిప్యూటి ఎంపిడిఒ నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సెక్రటరీ కావేరికి పలుసూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతు జిల్లా అధికారి పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని చెత్త నుండి సంపద కేంద్రాల కు సంబందించిన షెడ్లు ఎక్కడ ఉన్నాయో అక్కడ పరిశీలన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జొన్నవాడ ,పెనుబల్లి గ్రామాలలో చెత్త సంపద కేంద్రాలు పరిశీలించడం జరిగిందని ఆయన పేర్కున్నారు.గ్రామాలలో ప్రజలో ఇండ్లలో చెత్తను ఉంచకుండా పంచాయితీలకు సంబందించిన గ్రీన్ అంబసిడర్స్ ద్వారా చెత్త సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించి తద్వారా వర్మి కంపోస్టు తయారు చేసి పంచాయితీ ఆదాయ వనరుగా మారుస్తున్నట్లు తెలిపారు.ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. వర్మిని నిలువ ఉంచకుండా గ్రామంలో ఉండే రైతులకు అవగాహన కల్పించి విక్రయించాలని సూచించారు. ఇప్పటికే పలు గ్రామ పంచాయితీలలో తయారు అయిన వర్మీని విక్రయిస్తున్నట్లు తెలిపారు. పెనుబల్లి సెక్రటరీ ఈశ్వరమ్మ, జొన్నవాడ సెక్రటరీ ఉన్నారు.

## ప్రతి పథకాన్ని ప్రజలకు అందచేస్తాం..!

### వైసిపి అరాచకాలకు తట్టుకోలేక టిడిపిలోకి వలసలు: ఎమ్మెల్యే





కావలి, మే19 ప్రభాతవార్త ప్రతి పథకాన్ని ప్రజలకు అందచేస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని దొడ్లమనోహర్‌రెడ్డి కళ్యాణమం డపంలో సోమవారం మినీమహానాడు హోరెత్తింది. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల కాలంలో మృతిచెందిన టిడిపి కుటుంబసభ్యులకు నివాళులర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. వైసిపి అరాచకాలకు తట్టుకోలేక టిడిపిలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. ఒక సిద్ధాంతంతో నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ టిడిపి అన్నారు. సంక్షేమ పథకాల ఫలాలలను ప్రజలకు అందచేస్తూ బలహీనవర్గాల అభివృద్ధికోసం ఒక అజెండాతో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్థా పించిన పార్టీ మన తెలుగుదేశంపార్టీ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గంలో దామవరం విమానాశ్రయం, రామాయపట్నం పోర్టు, బిపిసియల్ కంపెనీని నిర్మిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. అలాగే బిట్రగుంటలో వందేభారత్ సర్వీస్‌సెంటర్, మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్, కేంద్రీయ విద్యాలయం కావాలని నాయకులు తీర్మానించా ర న్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి త్వరలోనే అన్ని వచ్చేలా ఏర్పాటుచేస్తామన్నారు. కావలి రూరల్ మండలానికి, అల్లూరుకు సంబంధించి రాజుపాలెం నుంచి రామాయపట్నం పోర్టువరకు అల్లూరు బైపాస్‌తో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌మీదుగా జాతీయరహదారి నాలుగులైన్ల నిర్మా ణానికి తీర్మానం చేయడం జరిగిందన్నారు. కావలి పట్టణ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఉదయగిరి రోడ్డు నుండి జాతీయ రహదారివరకు పడమర వైపున బైపాస్ నిర్మాణానికి, కావలి పట్టణ తూర్పు, పడమరలు అనుసంధానం చేస్తూ రైల్వే అండర్‌పాస్‌లను నిర్మాణం చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. అలాగే కావలి పట్టణంలో అడిషనల్ డిస్ట్రిక్‌జడ్జి కోర్టు నిర్మాణం, మినీస్టేడియం ఏర్పాటు, ప్రభుత్వ జూనియర్ కళా శాల ఏర్పాట్లకు తీర్మానం చేయడం జరిగిందన్నారు.అలాగే,తాను గెలిచిన వెంటనే తుమ్మలపెంటరోడ్డు,చలంచర్ల రోడ్డు, దగదర్తి మండలంలో పలురోడ్లు నిర్మించామన్నారు.మండల టిడిపి అధ్యక్షులు, నాయకులతో కలిసి ఈ తీర్మానాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. పెద్దఎత్తున తెలుగు దేశంపార్టీ కుటుం బసభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లెపూల పూజ



**కోవూరు మే 19 ప్రభాతవార్త** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీ రాంజనేయ స్వామి వారి దేవ స్థానంలో బ్రహ్మోత్స వాల్లో భా గంగా సోమవారం రాత్రి భక్తుల సహకారంతో మల్లెపూలతో అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రధాన రుత్వి కులు నాగరాజా చార్యులు మల్లెపూలతో పూజా కార్యక్ర మాలు చేపడితే ఏవిధమైన మంచి కార్యక్రమాలు జరుగుతాయో భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు .మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకీసేవ



**కోవూరు మే 19 ప్రభాతవార్త** కోవూరులో వెలసియున్న శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్స వాలలో భాగంగా సోమవారం ప్రాత కాలమనిస్వామి వారికి ఆలయ ప్రధానర్చకులు నాగరాజా చార్యులు ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగవల్లి వ్రతాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామి వారికి పూలంగిసేవ పల్లకి సేవ,కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకిషోర్, స్వామి,ఫణేంద్ర స్వామి, భక్తులు ఉన్నారు. స్వామి వారికి ఉంజల్ సేవా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు.

## మాలేపాటిని ఆశీర్వదించి సత్కరించిన మురళిమోహన్‌స్వామి



**కావలి, మే19 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడును కావలి శివశక్తిపీఠం శ్రీశ్రీ మురళిమోహన్‌స్వామి ఆశీర్వదించి సత్కా రించారు. సోమవారం నెల్లూరులో మాలేపాటి నివాసంలో మురళి మోహన్‌స్వామి ఆశీర్వదించి దుశ్శాలువాలతో సత్కరించారు. మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని దీవించారు.

## పాకిస్తాన్ ఉగ్రవాదులను పూర్తిస్థాయిలో అంతమొందించాం

### కావలిలో హోరెత్తిన తిరంగా ర్యాలీ ఎమ్మెల్యే



**కావలి, మే19 ప్రభాతవార్త** పాకిస్తాన్ ఉగ్రవాదులను పూర్తిస్థాయిలో అంతమొందించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కోరారు. సోమవారం రాత్రి ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై కావలిలో తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ఉత్తర శివారులోని గుర్రం పెట్రోల్‌బంక్ నుంచి "ఐ లవ్ కావలి" ఐకాన్ సెంటర్ వరకు కావలి ఎమ్మెల్యే దగుమాటి ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా ర్యాలీ హోరెత్తింది. ఈ ర్యాలీలో ఆర్డీఓ వంశీకృష్ణ, డీఎస్పీ శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, తహశీల్దారు శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ శ్రీదేవిలు జాతీయ జెండాలు పట్టుకుని జయహో భారత్‌మాత అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, మాజీ సైనికులు, స్థానిక ప్రజలు వేలాదిగా తరలివచ్చి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను సమర్ధవంతంగా ఎదుర్కొన్న ప్రధానమంత్రి మోడీకి అభినందనలు తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో అశువులుబాసిన భారతీయులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. భారతదేశ యువత దేశరక్షణకోసం నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర సహకోశాధికారి కందుకూరి వెంకట సత్యనారయణ, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్లూరు శ్రీనివాసులు, బీద గిరిధర్, గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, కార్యదర్శి జ్యోతిబాబురావు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్స న్ పోతుగంటి అలేఖ్య, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.